ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-3 జనవరి 31, 2015

ఉమ్మడి హైకోర్టును వీలైనంత త్వరగా విభజించి తెలంగాణకు ప్రత్యేక హైకోర్టును ఏర్పాటు చేసే విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని తాను ఇప్పటికే సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కోరానని, ఆ ప్రక్రియ మరింత వేగవంతం కావడానికి మరో సారి మాట్లాడతానని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. తెలంగాణ న్యాయవాదుల సంఘం ప్రతినిధులు శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసారు. తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు చేసే విషయంలో, ప్రత్యేక కోర్టు ఏర్పడే వరకు నియమాకాలు ఆగే విషయంలో, ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసుల విచారణ విషయంలో పార్లమెంట్ చేసిన చట్టం దుర్వినియోగం కాకుండా చూసే విషయంలో ముఖ్యమంత్రి సహకారాన్ని వారు అభ్యర్థించారు. వారి వినతి పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణకు ప్రత్యేక హైకోర్టును డిమాండ్ ఫిబ్రవరి రెండున రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, మూడున ఇందిరాపార్కులో సభ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని వారు ముఖ్యమంత్రికి చెప్పారు. న్యాయవాదుల సంక్షేమానికి బడ్జెట్‌లో 100 కోట్ల రూపాయలు కేటాయించడం పట్ల వారు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

---------------------------------------------------

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-4 జనవరి 31, 2015

ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలన్నీ చెల్లించడానికి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును పార్లమెంటరీ కార్యదర్శి వడితెల సతీష్, ఎమ్మెల్యేలు కొండా సురేఖ, బాలరాజు, ప్రశాంత్‌రెడ్డి తదితరులు అభినందించారు. విద్యార్థులకు ఈ నిర్ణయం వల్ల ఎంతో మేలు కలుగుతుందని, తల్లిదండ్రులకు భారం తొలుగుతుందని అన్నారు.

-------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం